విశాలాంధ్ర నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు, ఆదివారం 12, మార్చి 2023

ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు పూర్తి

విశాలాంధ్ర - నంద్యాల : ఉపాధ్యాయ, పట్టభద్రుల, స్థానిక సంస్థల ఎన్నికల పోలింగ్ నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లుతో సర్వం సిద్ధం చేశామని జిల్లా కలెక్టర్ డా.మనజీర్ జిలాని సామూన్ పేర్కొన్నారు. శనివారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా ఎస్పీ రఘువీర్ రెడ్డితో కలిసి పటిష్ట పోలింగ్ ఏర్పాట్లపై మీడియా విలేకరులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా.మనజీర్ జిలాని సామూన్ మాట్లాడుతూ ఈ నెల 13న జరుగనున్న ఉపాధ్యాయ, పట్టభద్రుల, స్థానిక సంస్థల ఎన్నికల పోలింగ్ నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు. భారత ఎన్నికల సంఘం ఫిబ్రవరి 16వ తేదీన ఎమ్మెల్సీ ఎన్నికలకు నోటిఫికేషన్ జారీ చేసిందని ఈ మేరకు ఫిబ్రవరి 23వ తేదీ వరకు నామినేషన్లు స్వీకరించామన్నారు. జిల్లాలో పట్టభద్రులకు సంబంధించిన మొత్తం ఓటర్లు 54,929 మంది ఉన్నారని ఇందులో 38,695మంది పురుషులు కాగా 16,230 మంది స్త్రీలు, ఇతరులు నలుగురున్నారన్నారు. అలాగే ఉపాధ్యాయులకు సంబంధించి మొత్తం ఓటర్లు 4426 మందికి ఉన్నారని ఇందులో 2806 మంది పురుషులు కాగా 1619 స్త్రీలు, ఇతరులు ఒకరు ఉన్నారన్నారు. గ్రాడ్యుయేట్లకు 61 పోలింగ్ స్టేషన్లో, టీచర్లకు 30 పోలింగ్ స్టేషన్లో, స్థానిక సంస్థలకు సంబంధించి మూడు పోలీస్ స్టేషన్లో ఓటర్లు ఓటు వేసేందుకు అన్ని వసతులు సమకూర్చామన్నారు. లోకల్ అథారిటీ ఎన్నికలకు సంబంధించి డోన్ డివిజన్లో 171, నంద్యాలలో 242, ఆత్మకూరు డివిజన్ లో 168 మంది వెరసి మొత్తం 578 మంది ఓటర్లు ఉన్నట్లు కలెక్టర్ వివరించారు. సమస్యాత్మకంగా గుర్తించిన 9 లొకేషన్లలో అదనపు భద్రత ఏర్పాటు చేయడంతో పాటు వీడియో గ్రాఫర్లను ఏర్పాటు చేసి వీడియోగ్రఫీని తీయిస్తున్నట్లు కలెక్టర్ వివరించారు. అన్ని పోలింగ్ స్టేషన్లో 473 మంది పోలింగ్ అధికారులకు రెండు దఫాలుగా పూర్తిస్థాయి శిక్షణ ఇచ్చి స్వేచ్ఛాయుత వాతావరణంలో పోలింగ్ నిర్వహించేలా పటిష్ట చర్యలు తీసుకున్నామన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో వెబ్ కాస్టింగ్ నిర్వహించడం జరుగుతుందని, పోలింగ్ తీరును ఫ్యూటేజ్ ద్వారా జిల్లాలోని కమాండ్ కంట్రోల్ రూమ్, రాష్ట్ర ఎన్నికల ప్రధాన కార్యాలయం వీక్షిస్తుందన్నారు. దీంతోపాటు పోలింగ్ ప్రక్రియను క్షుణ్ణంగా పరిశీలించేందుకు118మంది మైక్రో పరిశీలకులకు సంపూర్ణ శిక్షణ ఇచ్చి నియమించామన్నారు. నంద్యాల,డోన్, ఆత్మకూరు ఆర్డీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన డెస్పాచ్ డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల నుండి పోలింగ్ సామాగ్రిని, పోలింగ్ సిబ్బందిని పోలింగ్ కేంద్రాలకు చేరవేసేందుకు పక్కా ప్రణాళిక రూపొందిం చామన్నారు.ఇందుకోసం 15రూట్లను ఏర్పాటు చేసి 34 బస్సులు కేటాయించామన్నారు.అన్ని రూట్లో 15మంది సెక్టోరల్ అధికారులను ఏర్పాటు చేసి వారికి విస్తృత అధికారాలు కేటాయించి పోలింగ్ ప్రక్రియ నిర్విఘ్నంగా జరిగేలా అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు.ఎన్నికలప్రవర్తన నియామావళి పటిష్టంగా అమలుపరిచేందుకు 29 మండలాల్లో ఎంసీసీ స్క్వాడ్‌లను నియమించి నిఘా ఉంచామన్నారు. ప్రతి పోలింగ్ కేంద్ర సమీపంలో మెడికల్ టీం ను కూడా ఏర్పాటు చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఓటర్ స్లిప్పులను 97% ఓటర్లకు పంపిణీ చేసినట్లు కలెక్టర్ తెలిపారు. పోలింగ్ ప్రక్రియ పండుగ వాతావరణంలో ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో డిఆర్ఓ పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల నిబంధలు అందరూ పాటించాలి

విశాలాంధ్ర - నంద్యాల : ఎన్నికల నిబంధనలు అందరూ పాటించాలని, పోలింగ్ బూత్‌ల వద్దకు ఓటర్లు మొబైల్ ఫోన్స్, ఐపాడ్, టాబ్స్ ఇతర ఎలెక్ట్రానిక్ వస్తువులు తీసుకెళ్లేం దుకు అనుమతి లేదని జిల్లా ఎస్పీ కె. రఘువీర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ కె. రఘువీర్ రెడ్డి మాట్లాడుతూ ఈ నెల 13న జిల్లాలో ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల్లో ఎలాంటి అవాంచనీయ సంఘటనలకు తావులేకుండా ప్రశాంత వాతావరణంలో జరిగేలా పటిష్ట భద్రత, బందోబస్త్ ఏర్పాటు చేశామని, ఎన్నికలు పకడ్బందీగా, నిష్పక్షపాతంగా, పారదర్శకంగా, విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకున్నామని అన్నారు. ఎన్నికల నిబంధలు ప్రతి ఒక్కరు పాటించాలని,ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించినట్లు తమ దృష్టికి వస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. నంద్యాల జిల్లాలో ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో 61పట్టభద్రుల పోలింగ్ కేంద్రాలు, 30ఉపాధ్యాయుల పోలింగ్ కేంద్రాలు, 3 స్థానిక సంస్థలకు సంబంధించిన పోలింగ్ కేంద్రాలలో పటిష్ట పోలీసు బందో బస్తు ఏర్పాటు చేస్తున్నామన్నారు. అత్యంత సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలలో అదనపు పోలీస్ సిబ్బందిని మోహరిస్తున్నామన్నారు. జిల్లాలో రూట్ మొబైల్స్ ,చెక్ పోస్ట్స్ ,పిక్కెట్స్ ,స్ట్రైకింగ్ ఫోర్స్,స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్, పోలింగ్ స్టేషన్ల వద్ద జిల్లా మొత్తంగా 590 మంది పోలీసు సిబ్బంది ఎన్నికల విదులలో ఉంటారని తెలియజేశారు. పోలింగ్ కేంద్రాలకు వంద మీటర్ల దూరంలో ఎలాంటి ప్రచారాలు కదలికలు ఉండకూడదని ఎస్పి స్పష్టం చేశారు. పోలింగ్ శాంతియుత వాతావరణంలో నిర్వహించేందుకు అధికారు లందరూ సమన్వయంతో పని చేయాలన్నారు.

పోలింగ్ కేంద్రాల పరిశీలన

విశాలాంధ్ర - చాగలమర్రి : పట్టణంలో పట్టభద్రులు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీలకు సంబంధించి జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను ఇన్‌చార్జ్ సీఐ జీవన్ గంగనాథ్ బాబు,తహసీల్దారు విజయ్ కుమార్‌లు శనివారం పరిశీలించారు. పోలింగ్ కేంద్రాల వద్ద విద్యుత్, నీటి సౌకర్యాలను పరిశీలించారు. రెండు పోలింగ్ కేంద్రాలు పట్టభద్రుల కోసం,ఒక పోలింగ్ కేంద్రం ఉపాధ్యాయుల కోసం ఏర్పాటు చేశామని వారు వివరించారు. ఎన్నికల నిబంధనలను పాటించాలన్నారు.పోలింగ్ రోజు ఎలాంటి ఆవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా గట్టి బందోబస్తు ఏర్పాటు చేసినట్లు సీఐ వివరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ రమణయ్య, ప్రధానోపాధ్యాయులు కోటయ్య,పోలీస్,రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికలకు పూర్తి బందోబస్తు

విశాలాంధ్ర - బనగానపల్లి : నంద్యాల జిల్లా బనగానపల్లె పట్టణంలోని పోలీస్ స్టేషన్ నందు సీఐ సుబ్బరాయుడు పాత్రికేయులతో మాట్లాడుతూ జిల్లా ఎస్పీ రఘువీర్ రెడ్డి ఆదేశాల మేరకు ఈనెల 13వ తేదీ సోమవారం రోజు జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికలకు పూర్తి బందోబస్తు ఏర్పాటు చేశామని అన్నారు. అలాగే బనగానపల్లె పట్టణం నందు రెండు లోకేషన్లో ఐదు బూత్ లు,అవుకు పట్టణం నందు ఒక లోకేషన్ లో రెండు బూత్ లు ఉన్నాయని తెలిపారు. ఆయా బూత్‌ల పరిధిలో పికెట్ ఏర్పాటు చేశామని తెలిపారు.కావున ఓటు హక్కు కలిగిన గ్రాడ్యుయేట్ ప్రతి ఒక్కరు స్వచ్ఛందంగా వచ్చి తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఎవరైనా అల్లర్లు సృష్టిస్తే అట్టి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

యాగంటిలో ఆకలికి అలమటిస్తున్న సాధువులు

విశాలాంధ్ర - బనగానపల్లి : బనగానపల్లె మండలం పరిధిలోని యాగంటి ఉమామహేశ్వర దేవస్థానం లో సాధువుల ను పరామర్శించిన బిజెపి ఓబీసీ జిల్లా అధ్యక్షులు శివకృష్ణ యాదవ్. ఈ సందర్భంగా శివ కృష్ణ యాదవ్ మాట్లాడుతూ యాగంటి దేవస్థానంలో నిత్యం వందల మంది భక్తులకు అన్నదానం జరుగుతున్న దేవస్థానాన్ని నమ్ముకుని ఆశ్రయం పొందినటువంటి సాధువులకు మాత్రం వారానికి రెండు రోజులు ఒక్కపూట మాత్రమే భోజనం అవకాశం అన్నదాన సత్రం వారు కల్పిస్తున్నారు. చాలా బాధాకరమైన విషయం అన్నారు. వెంటనే సాధువులకు రెండు పూటలా భోజనం ఉండడానికి రేకుల షెడ్ నిర్మించాలని ఎండోమెంట్ అధికారులు ఆదేశించాలని ప్రభుత్వాన్ని భారతీయ జనతా పార్టీ తరఫున డిమాండ్ చేశారు.

కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయండి

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : ప్రతి గడపకు వెళ్లి ప్రజలను చైతన్యవంతుల్ని చేసి కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయాలని కాంగ్రెస్ పార్టీ నంద్యాల పార్లమెంట్ డిసిసి అధ్యక్షులు, ఏఐసిసి సభ్యులు లక్ష్మీ నరసింహ యాదవ్ అన్నారు. పట్టణంలో శనివారం ఆళ్లగడ్డ కాంగ్రెస్ కమిటీ సమీక్ష సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో గత మూడున్నర ఏళ్లకు పైగా చీకటి పాలన సాగుతోందని, చరిత్ర లో ఇంతటి నియంతృత్వ, ప్రజావ్యతిరేక ప్రభుత్వాన్ని ఎవ్వరూ చూసి ఉండరన్నారు. బడుగు బలహీన వర్గాలు బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలను కేవలం ఓటు బ్యాంకుగా చూసే నీచమైన పాలన సాగుతోందన్నారు. మంత్రులు ఉత్సవ విగ్రహాలుగా మారిపోయారన్నారు. అధికార మొత్తం ఒకరిద్దరి చేతుల్లోనే కేంద్రీకృతమైందన్నారు. రాష్ట్ర విభజన సందర్భంగా పార్లమెంట్ ఆమోదించిన రాష్ట్ర స్వీకరణ చట్టం 2014 లోని అంశాలను, పదేళ్ల ప్రత్యేక హెూదాను కేంద్రం నుంచి సాధించడంలో విఫలమయ్యారన్నారు. వైయస్ జగన్మోహన్ రెడ్డి కేవలం బటన్ నొక్కి సీఎంగా మిగిలిపోయారన్నారు. రాష్ట్రంలో మహిళలపై అత్యాచారాలు పెరిగాయన్నారు.కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల్లో ఒక్కటి కూడా నెరవేరలేదు అన్నారు. ఇటు రాష్ట్రంలో అటు కేంద్రంలో ప్రజా వ్యతిరేఖ వైఫల్యాలను ప్రజలలోకి తీసుకువెళ్ళడానికి నంద్యాల జిల్లా కాంగ్రెస్ కమిటీ నిర్ణయించిందన్నారు. కాంగ్రెస్ సీనియర్ నేత రాహుల్ గాంధీ కన్యాకుమారి నుంచి కాశ్మీర్ వరకు చేపట్టిన "హత్ సే హత్ భారత్ జోడో అభియాన్ యాత్ర" స్ఫూర్తితో అఖిల భారత కాంగ్రెస్ కమిటీ, ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ మార్గదర్శకత్వంలో జనవరి 26 నుంచి మార్చ్ 26వరకు అన్ని పార్లమెంట్ నియోజకవర్గాలు, అసెంబ్లీ నియోజక వర్గాలు, మండలాలు, గ్రామాలు, ప్రతి ఇల్లు కార్యకర్తలు తిరిగి ప్రజలను చైతన్య పరచడమే ధ్యేయంగా పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఆళ్లగడ్డ మండల అధ్యక్షులు బరగోడ్ల హుస్సేన్ బాషా, కాంగ్రెస్ పార్టీ మైనార్టీ రాష్ట్ర కార్యదర్శి శంసుల్ హక్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మరియు పిసిసి మెంబర్ గంధం మల్లేశ్వర్ రెడ్డి, ఆళ్లగడ్డ కాంగ్రెస్ పార్టీ కంటెస్ట్ అభ్యర్థి మరియు పిసిసి మెంబర్ చాకలి పుల్లయ్య, పసుపులేటి లక్ష్మి నరసింహుడు , పాపాజి, వెంకట సుబ్బయ్య, నాగయ్య, దస్తగిరి, దాదా, రమణ, రాజేష్, అశోక్, హరుణ్, షాదిక్, మగ్బుల్, హుస్సేన్ పీరా తదితర నాయకులు పాల్గొన్నారు.

సమస్యల తీరాలంటే పిడిఎఫ్ అభ్యర్థులను గెలిపించండి

విశాలాంధ్ర - బనగానపల్లె : పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థి పోతుల నాగరాజును గెలిపించాలని బీసీ సంఘం జిల్లా నాయకులు పాండురంగయాదవ్, సిఐటియు డివిజన్ కార్యదర్శి జేవీ సుబ్బయ్యలు కోరారు. శనివారం బనగానపల్లె మండలంలోని పలుకూరు, చెరువు పల్లె గ్రామాలలో ఇంటింటికి తిరిగి పోతుల నాగరాజును గెలిపించాలని సిఐటియు, బీసీ సంఘం, యాదవ సంఘం,వివిధ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూపిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థి పోతుల నాగరాజు ఉద్యోగ ,ఉపాధ్యాయ, కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ ఉద్యోగులు,కార్మిక సంఘాలు, ప్రజా సంఘాల మద్దతుతో పోటీ చేస్తున్న పోతుల నాగరాజుకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత యాదవ మహాసభ బనగానపల్లె నియోజకవర్గం కన్వీనర్ మద్దయ్య యాదవ్, మండల ప్రధాన కార్యదర్శి శంకర్ యాదవ్, నాయకులు కుమారస్వామి యాదవ్,రామపుల్లయ్య యాదవ్, శ్రీనివాసులు యాదవ్,వెంకటేశ్వర్లు యాదవ్, జానకిరామ్ యాదవ్, రామ వెంకటేశ్వర్లు యాదవ్ పాల్గొన్నారు.

విశాలాంధ్ర - పాములపాడు : ఉపాధ్యాయ పుట్టబద్దుల సమస్యలు తీరాలంటే పీడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థులైన పశ్చిమ రాయలసీమ ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ అభ్యర్థి కత్తి నరసింహారెడ్డి నీ, పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అయిన పోతుల నాగరాజును మొదటి ప్రాధాన్యత వేసి గెలిపించాలని జిల్లా ఏపీ రైతు సంఘం కార్యదర్శి రాజశేఖర్, ప్రజాశక్తి డివిజన్ అధ్యక్షులు హనుమంతు ఓటర్లను కోరారు, శనివారం మండల కేంద్రమైన పాములపాడు లో వారు పిడిఎఫ్ ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ అభ్యర్థి మరియు పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థుల తరపున ప్రచారం నిర్వహించారు. వారు మాట్లాడుతూ ఉపాధ్యాయ పట్టబద్ర పురం ఉద్యోగస్తులను ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి నమ్మించి మోసం చేశారని ఎన్నికల ముందు అలివి గాని హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత హామీలు తీర్చకుండా నమ్మించి మోసం చేశారని అలాంటి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి తగిన బుద్ధి చెప్పాలన్నా, ఉపాధ్యాయ పట్టణ సమస్యలు తీరాలన్న పీ డి ఎఫ్ తరపున మరియు ప్రజా సంఘాల బలపరుస్తున్న ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ అభ్యర్థి కత్తి నరసింహారెడ్డిని, పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి పోతుల నాగరాజును మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని వారు కోరారు.

విశాలాంధ్ర - వెలుగోడు : పిడిఎఫ్ అభ్యర్థి డాక్టర్ పోతుల నాగరాజును ఓటు వేసి గెలిపించాలని జాతీయ బి.సి.సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎస్.రఘు రాముడుయాదవ్, ఆవాజ్ కమిటీ జిల్లా కార్యదర్శి మహమ్మద్ రఫీ శనివారం ప్రచారం చేశారు. వెలుగోడు పట్టణం లోని జమ్మి నగర్, మండ్ల పేట, సుంకులమ్మ స్ట్రీట్, గంగ బావి వీధి, బండెల విధి లలో ఇంటింటి ప్రచారం చేయడం జరిగింది.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ మీ అమూల్యమైన ఓటును అమ్ముకోకండి, ప్రజా సమస్యలపై ప్రశ్నించే గొంతుకను శాసన మండలి కి పంపించాలని అన్నారు. ఉద్యోగుల,నిరుద్యోగుల, ప్రజా సమస్యల పరిష్కారం కోసం, పిఎఫ్,ఈఎస్ఐ పెన్షన్ సౌకర్యాలను కల్పించాలని వారన్నారు.కావున పశ్చిమ రాయలసీమ పట్టభద్రులు, మేధావులు, ఉపాధ్యాయులు, కార్మికులు, కర్షకులు, బీసీసంఘాల నాయకులు అందరూ కలిసి పిడిఎఫ్ అభ్యర్థి డాక్టర్ పోతుల నాగరాజు కు బ్యాలెట్ నమూనా లోని 27 సంఖ్య ఎదురుగా 1 ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.

వీఆర్ఏల సమస్యల పరిష్కారానికి కృషి

విశాలాంధ్ర - చాగలమర్రి : రాష్ట్రంలోని వీఆర్ఏలు ఎదుర్కొంటున్న వివిధ రకాల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని విఆర్ఏల సంగం నూతన రాష్ట్ర అధ్యక్షుడు ధైర్యం తెలిపారు.చాగలమర్రి కి విచ్చేసిన నూతన రాష్ట్ర అధ్యక్షుడుని మండల వీఆర్ఏల సంఘం శనివారం ఘనం గా సన్మానించింది. ఆయన మాట్లాడుతూ వీఆర్ఏలకు ఇంటర్ విద్యా అర్హతతో వీఆర్ఓ లుగా పదోన్నతి కల్పించాలన్నారు. పేస్ యాప్ నుంచి విఆర్ఏలను మినహాయించా లన్నారు. వీఆర్ఏలకు టిఏ,డిఏలతో కూడిన వేతనం చెల్లించాలని, వృద్ధాప్యంలో ఉన్న వీఆర్ఏల వారసులను నామినీలుగా గుర్తించాలని,ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు వీఆర్ఏలను అర్హులుగా చేయాలని ఆయన ప్రభు త్వాన్ని డిమాండ్ చేశారు.మండల విఆర్ఏల సంఘం అధ్యక్షుడు అబ్దుల్ గఫార్, సంఘ నాయకులు ఆనంద్,దస్తగిరి,నరసింహ, మహబూబ్‌బాషలు ఉన్నారు.

1న జీతాలు ఇస్తామని మోసం చేసేందుకే ?

విశాలాంధ్ర - వెలుగోడు : ఉద్యోగులను, ఉపాధ్యాయులను మోసం చేసిన వైసీపీ ప్రభుత్వం ఇపుడు ఎమ్మెల్సీ ఎన్నికల్లో వారిని ఆకర్షించేందుకు ప్రతి నెల ఒకటినే జీతాలిస్తామనడం మోసం చేసేందుకే అని ప్రజా సంఘాల జిల్లా అధ్యక్షులుయేసురత్నం, జిల్లా సహాయ కార్యదర్శి టి.శ్రీనివాసులు, జిల్లా కార్యదర్శి కె.రామదాసు, వెలుగోడు మండల అధ్యక్షులు వి.నాగమోహన్ ఆవాజ్ జిల్లా సహాయ కార్యదర్శి మహమ్మద్ రఫీ నాయకులు జి.భాష అన్నారు. వైయస్సార్ ప్రభుత్వము ఎన్నికల్లో గెలవడానికి ఉద్యోగులను శత్రువులుగా చూస్తూ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే కేసులు పెడుతూ నిర్బంధాన్ని కొనసాగిస్తూ ఇప్పుడు ఎమ్మెల్సీ ఎన్నికల కోసం ప్రేమ కురుపిస్తుందని, వారికి ఓటు అడిగే హక్కు కోల్పోయిందని అన్నారు. అధికారంలోకి వచ్చిన వారానికే సిపిఎస్ రద్దు చేస్తామని, నాలుగు సంవత్సరాలు అయినా ఉసేలేదు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో డబ్బులు పంచి గెలవాలని ప్రభుత్వం చూస్తుంది.ప్రభుత్వ ఉద్యోగులు పట్టభద్రులు ప్రభుత్వ ప్రలోభాలకు లొంగకుండా ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని వారు కోరారు. సమస్యల పైన పోరాడుతున్న పిడిఎఫ్ అభ్యర్థులైన పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల అభ్యర్థి డాక్టర్ పోతుల నాగరాజుకు, టీచర్ ఎమ్మెల్సీ అభ్యర్థి కత్తి నరసింహారెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓట్లు వేసి వేయించి గెలిపించాలని వారు కోరారు.

పేదరిక నిర్మూలనకు కృషి చేయాలి

విశాలాంధ్ర - చాగలమర్రి : పేదరిక నిర్మూలనకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేయాలని ఏపీఎంఆర్‌పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు దండు వీరయ్య మాదిగ కోరారు.శనివారం చాగలమర్రి పట్టణం లోని ఆర్‌సిఎం ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు బడ్జెట్ సమావేశంలో పేద ప్రజల కోసం చేసిన కేటాయింపును స్పష్టంగా తెలియజేయాలన్నారు.మద్యపానాన్ని నిషేధించి,పేదలకు 400 యూనిట్ల ఉచిత విద్యుత్ ఇవ్వాలన్నారు.ప్రమాద భీమా సౌకర్యం కుటుంబంలోని భార్య, భర్తలిద్దరికి కల్పించాలన్నారు.యంత్రాల వినియోగంతో చాలా మంది జీవనోపాధి కోల్పోతున్నారన్నారు.వ్యవసాయ కూలీల కష్టాలను తీర్చడానికి రైతు కూలీతో పాటు ప్రభుత్వం సగ భాగం కూలీ ఇవ్వాల్సిందిగా డిమాండ్ చేసారు. మహిళల పై దాడులు,వేధింపులు అధికమయ్యాయని ప్రతి నియోజకవర్గంలో మహి ళా పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేయాలన్నారు. నంద్యాల జిల్లా కేంద్రంలో ఈ నెల 18న అంతర్జాతీయ మహిళా దినోత్సవ 5వ వార్షికోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన వివరించారు.తమ డిమాండ్ల సాధనకై ఏపీ ఎంఆర్‌పిఎస్ ఉద్యమం చేపట్టనున్నట్లు ఆయన వివరించారు. కార్యక్రమం లో ఎంఆర్‌పిఎస్ మండల అధ్యక్షుడు చిన్న ఓబులేసు,ఎంఆర్‌పిఎస్ నాయకులు పాములేటి,లక్ష్మయ్య, వరలక్ష్మి,రామలక్ష్మి,ఓబులమ్మ,సుబ్బలక్ష్మి,తదితరులు పాల్గొన్నారు.

20వరకు హజ్‌యాత్రకు గడువు పొడిగింపు

విశాలాంధ్ర - నంద్యాల : 2023 హజ్ యాత్రకు వెళ్ళడానికి దరఖాస్తు చేసుకోవడానికి చివరి తేదిని ఈ నెల 20 వరకు హజ్ కమిటీ ఆఫ్ ఇండియా, ముంబై వారు పొడిగించినట్లు రాష్ట్ర హజ్ కమిటీ సభ్యులు, శాసనమండలి సభ్యులు యస్.ఇషాక్ బాష, జిల్లా హజ్ సేవా సమితి అధ్యక్షులు డా యస్.ఇంతియాజ్ అహ్మద్ లు ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. నంద్యాల జిల్లా నుండి హజ్ యాత్రకు వెళ్లాలనుకునే ముస్లిం ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకొ వాలన్నారు. ఈ సంవత్సరం హజ్ యాత్రకు మన దేశం నుండి వెళ్ళేవారి కోటాను లక్ష నుండి లక్షా 70వేలకు పెంచడం జరిగిందని, దానికి అనుగుణంగా మన రాష్ట్ర వాటా కూడా పెరుగుతుందన్నారు. 70 సంవత్సరాల వయసు పైబడిన వారు లాటరీ లేకుండా నేరుగా ఒక సహాయకునితో పాటు హజ్ యాత్రకు వెళ్ళవచ్చునీ, కోవిడ్ వాక్సినేషన్ ధ్రువపత్రాలు తప్పనిసరిగా సమర్పించాలన్నారు. ఆసక్తి గలిగి ఇంకా దరఖాస్తు చేయని వారు నేషనల్ డిగ్రీ కళాశాలలో ఉన్న ఉచితసేవా కేంద్రాన్ని సంప్రదించగలరని తెలిపారు.

గడ్డివాము దగ్ధం - 2 లక్షల నష్టం

విశాలాంధ్ర - కొలిమిగుండ్ల : మండలంలోని ఉమ్మాయిపల్లి గ్రామంలో చందు నాయక్ అనే రైతుకు చెందిన గడ్డివాము మంటలకు దగ్ధమైంది. గ్రామ సమీపంలోని కలంలో శుక్రవారం అర్ధరాత్రి గడ్డివాముకు ఆకస్మికంగా మంటలు అంటుకొని కాలి బూడిదయ్యింది. ఎగిసిపడుతున్న మంటలను చూసి కలంవద్దకు చేరుకున్న రైతులు ఆర్పడానికి ప్రయత్నం చేసిన సాధ్యపడలేదు. అగ్నిమాపక కేంద్రానికి సమాచారం అందించడం తో వారు అక్కడికి చేరుకుని ఇతర గడ్డివాములకు వ్యాపించకుండా మంటలను ఆర్పి వేశారు. ఆరు ట్రాక్టర్ల వరిగడ్డి, రెండు ట్రాక్టర్ల వేరుశనగకు, ఒక ట్రాక్టర్ చొప్ప తో వేసిన గడ్డివాము దగ్ధం కావడంతో రైతు చందు నాయక్ తీవ్ర ఆవేదన చెందుతున్నాడు.దాదాపు రెండున్నర లక్ష రూపాయలు నష్టం వాటిలినట్లు బాధితుడు తెలిపారు. ప్రభుత్వం బాధిత రైతు చందు నాయక్ను ఆదుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

రాఘవేంద్రకి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించండి

విశాలాంధ్ర - ఆత్మకూరు టౌన్ : భారతీయ జనతా పార్టీ అభ్యర్థి నగరూరి రాఘవేంద్రకి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యురాలు తెలంగాణ రాష్ట్ర మైనారిటీ మోర్చా ఇంచార్జ్ షబానా అన్నారు.

పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎన్నికల ప్రచారంలో బీజేపీ పార్టీ ఆదేశాను సారం శనివారం ప్రైవేట్ స్కూల్లో ప్రచారం నిర్వహించడం జరిగింది. వీరి వెంట టౌన్ ఇంచార్జ్ బి గోపాల్, బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

డబ్బులు పంచడం సిగ్గుచేటు

విశాలాంధ్ర - వెలుగోడు : ఉద్యోగులను, ఉపాధ్యా యులను, నిరుద్యోగులను మోసం చేసిన వైసీపీ ప్రభుత్వం ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటర్లకు డబ్బులు పంచడం సిగ్గుచేటు అని, మీ పథకాల వల్ల ఓటు వేయరని నమ్మకం పోయిందా అని ఆత్మకూరు, పాముల పాడు మండల సీపీఐ కార్యదర్శులు శ్రీనివాసులు, ప్రతాప్ పేర్కొన్నారు. వెలుగోడు లోని స్థానిక కార్యాలయంలో శనివారం వారు మాట్లాడుతూ ఉద్యోగులను, ఉపాధ్యాయులను ఓటు అడిగే హక్కుకోల్పోయిందని అన్నారు. వైయస్సార్ ప్రభుత్వము ఎన్నికల్లో గెలవడానికి ఉద్యోగులను శత్రువులుగా చూస్తూ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే కేసులు పెడుతూ నిర్బంధాన్ని కొనసాగిస్తూ ఇప్పుడు ఎమ్మెల్సీ ఎన్నికల కోసం ప్రేమ కురుపిస్తుందని అన్నారు. అధికారంలోకి వచ్చిన వారానికే సిపిఎస్ రద్దు చేస్తామని, నాలుగు సంవత్సరాలు అయినా ఉసేలేదు.ఎమ్మెల్సీ ఎన్నికల్లో డబ్బులు పంచి గెలవాలని ప్రభుత్వం చూస్తుంది.ప్రభుత్వ ఉద్యోగులు పట్టభద్రులు ప్రభుత్వ ప్రలోభాలకు లొంగకుండా ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని వారు కోరారు. రాష్ట్ర ప్రభుత్వం నియంతృత్వ ధోరణితో ప్రజలకు ప్రశ్నించే అవకాశం లేకుండా జీవో నెంబర్ ఒకటిని తీసుకొని వచ్చి రాజ్యాంగ విరుద్ధంగా వ్యవహరిస్తుందని అన్నారు. ఉద్యోగులు కార్మికుల సమస్యల పైన పోరాడు తున్నపిడిఎఫ్ అభ్యర్థులైన పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల అభ్యర్థి డాక్టర్ పో తుల నాగరాజుకు, టీచర్ ఎమ్మెల్సీ అభ్యర్థి కత్తి నరసింహారెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓట్లు వేసి వేయించి గెలిపించాలని వారు కోరారు. ఏఐటీయుసి నాయకులు రవి కుమార్, నాగసేషులు, శివ పాల్గొన్నారు.

విద్యార్థులకు బహుమతులు అందజేత

విశాలాంధ్ర - జూపాడుబంగ్లా : మండలంలోని జిల్లా పరిషత్ హై స్కూల్ లో శనివారం ఎస్ఎఫ్ఐ, యుటిఎఫ్ ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులకు ప్రజ్ఞా వికాస్ టెస్టు నిర్వహించి ఉత్తీర్ణులైన విద్యార్థులకు బహుమతూలు నందికొట్కూర్ డివిజన్ ఎస్ఎఫ్ఐ నాయకులు బహు మతులు అందజేయడం అందజేశారు. నందికొట్కూరు డివిజన్ ఎస్ఎఫ్ఐ అధ్యక్షుడు కే.శివ మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థులకు ఏప్రిల్ 3న జరిగే ఫైనల్ ఎగ్జామ్స్‌లో విద్యార్థులు అందరూ బాగా చదువుకొని మంచి మార్కులు తెచ్చుకోవాలని వారన్నారు. విద్యార్థులు అందరూ 100% ఉత్తీర్ణత సాధించాలని భవిష్యత్తులో అందరూ మంచి స్థాయిలో ఉండలని వారన్నారు అన్నారు. మండల అధ్యక్షుడు, ఆంజనేయులు,ఫైరోజ్. ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

టీడీపీ అధిష్టానం స్పందించాలి

విశాలాంధ్ర - కొలిమిగుండ్ల : టిడిపిలో ఉన్న తనకు ఎలాంటి ప్రాధాన్యత ఇవ్వకుండా బనగానపల్లి మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్ రెడ్డి తనను అవమానిస్తున్నారంటూ ఉమ్మడి జిల్లా టిడిపిమాజీ ఉపాధ్యక్షుడు పోతిరెడ్డి వెంకటసుబ్బారెడ్డి ఆరోపించారు.శనివారం మండల కేంద్రంలోని రిటైర్డ్ హెడ్మాస్టర్ రామసుబ్బారెడ్డి సేవాసమితి కార్యాలయం నందు ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. మండల టిడిపిలో జరుగుతున్న పరినామలు టిడిపి నాయకులకు,కార్యకర్తలకు బాధ కలిగిస్తున్నాయన్నారు. మాజీ ఎమ్మెల్యే ఆధ్వర్యంలో మా సొంత గ్రామమైన బెలుం లో నిర్వహించిన బాదుడే బాదుడు కార్యక్రమనికి అలాగే డిసెంబర్లో మైనింగ్ కు సంబంధించి రాయల్టీ సమస్యపై బంధార్ల పల్లి రాయల్టీ చెక్పోస్ట్ వద్ద ధర్నాకుతనను పిలవకుండా అవమానించారన్నారు. రామ సుబ్బారెడ్డి సేవాసమితి ట్రస్టు ప్రారంభోత్సవానికి తన అభిమానులను రానివ్వకుండా ఇబ్బంది పెట్టారన్నారు.అధిష్టానం స్పందించకుంటే అభిమానుల సలహా మేరకు ఎదో ఒక నిర్ణయం తీసుకుంటానని తెలిపారు. ఇప్పటికైనా అధిష్టానం స్పందించి పార్టీలో తలెత్తిన సమస్యలను పరిష్కరించాలని ఆయన కోరారు.

వైభవంగా స్వాతి వేడుకలు

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : నల్లమల అరణ్యంలో వెలిసిన అహోబిలం లక్ష్మీనరసింహస్వామి క్షేత్రంలో స్వాతి వేడుకలు శనివారం వైభవంగా జరిగాయి.లక్ష్మీనరసింహస్వామి జన్మనక్షత్రమైన స్వాతిని పురస్కరించుకొని అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి కాలినడకన నల్లమల అరణ్యంలో వెలిసిన నవ నారసింహులను దర్శించుకున్నారు. దిగువ అహోబిలంలో వెలసినప్రహ్లాద వరద స్వామి, అమృతవల్లి అమ్మవార్లను, ఉత్సవ మూర్తులైనప్రహ్లాద వరద స్వామి, శ్రీదేవి, భూదేవి అమ్మవార్లకు అర్చకులు వేకువజామునే ప్రత్యేక పూజలు నిర్వహించారు. దిగువ అహోబిలంలో ఆలయ ప్రాంగణంలో ఉత్సవమూర్తులను ప్రత్యేకంగా అలంకరించి పూజలు నిర్వహించిన అనంతరం కొలువు ఉంచి స్వామి అమ్మవార్ల ఎదుట సుదర్శన హెూమం నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు వేణుగోపాలాచార్యులు, అర్చక బృందం వేద మంత్రోచ్ఛారణల మధ్య స్వాతి సుదర్శన హెూమం నిర్వహించారు. పూర్ణాహుతి ముగియగానే హెూమం నుండి వెలువడిన కాటుకను, సుదర్శన కంకణాలను భక్తులకు అందజేశారు. స్వాతి సందర్భంగా కాలినడకన నవ నరసింహ క్షేత్రాలను దర్శించుకున్న భక్తులకు అన్నదాన వితరణ గావించారు.. ఎగువ అహోబిలం లో స్వామిని క్యూలైన్లలో వేచి ఉండి దర్శించుకున్నారు.

రాష్ట్రంలో ప్రజా వ్యతిరేక పాలనకు చరమగీతం పాడుదాం

విశాలాంధ్ర - కర్నూల్ లీగల్ : రాష్ట్రంలో అధికారంలో ఉన్న వైసీపీ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టా లని సీపీఐ జిల్లా కార్యదర్శి బి.గిడ్డయ్య పిలుపు నిచ్చారు. శనివారం సీపీఐ మాజీ మండల కార్యదర్శి పి.దస్తగిరి అధ్యక్షతన నిర్వహించిన సభలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం ప్రజావ్యతిరేక పాలనను సాగిస్తుం దని విమ ర్శించారు. గత ప్రభుత్వం నిర్మించిన టిడ్కో గృహాలను లబ్ధిదారులకు అందజేయ కుండా కాలయాపన చేస్తుం దని అన్నారు. జగనన్న కాలనీలో గృహాలు నిర్మించు కోవడానికి ప్రభుత్వమిచ్చే లక్ష80వేల రూపాయలు ఏమాత్రం సరి పోవడం లేదని అన్నారు. జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి రాకముందు ఇల్లు లేని నిరుపేదలకు పక్క ఇల్లు నిర్మించి,ఇస్తామని చెప్పి, అధికారంలోకి రాగానే ఇల్లు కావాలని అడుగుతే గృహ నిర్బంధాలు,అక్రమ కేసులు పెట్టి, ఇబ్బందులకు గురిచేస్తున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ప్రశ్నించే గొంతుకలను నొక్కి, పోలీసుల సహ కారంతో రాజ్యాంగం ప్రసాదించిన హక్కులను కాలరాస్తూ, ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నా డని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం గ్యాస్, పెట్రోల్,డీజిల్, నిత్యావసర వస్తువుల ధరలు పెంచుతూ సామాన్యుల నడ్డి విడుస్తు న్నారని అన్నారు. సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.ఎన్.రసూల్ కేంద్రం ఏదైనా ప్రజా వ్యతిరేక నిర్ణయాలు తీసుకుంటే వైసీపీ ప్రభుత్వం మద్దతు తెలిపి,వాటిని రాష్ట్రంలో తక్షణమే అమలు చేస్తున్నాడని వాపోయారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం దిగొచ్చి టిడ్కో గృహాలను లబ్ధిదారులకు అందజేసి,జగనన్న కాలనీ గృహాలకు ఐదు లక్షల రూపాయలు కేటాయించి ఇసుక, సిమెంట్, కంకరలను ఉచితంగా ప్రభుత్వమే అందించా లని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో భవిష్యత్తులో ఉద్య మాలకు శ్రీకారం చుడతామని హెచ్చ రించారు. జిల్లా కార్యవర్గ సభ్యులు కె.జగన్నాథం, ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపా ధ్యక్షుడు ఎస్.శరత్ కుమార్,ఏఐటీయూసీ నాయకులు ఈశ్వర్, ఏపీ ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి వి.నాగ రాజు నాయకులుసుధాకర్,శ్రీనివాసులు,స్వాములు, మల్లికార్జున,భాష, తదితరులు పాల్గొన్నారు. మండల నూతన కమిటీని ఎన్నుకున్నారు. సీపీఐ మండల ప్రధాన కార్యదర్శిగా పి.సుధాకర్, సహాయ కార్యదర్శిగా మహ బూబ్ బాషలతో పాటు మరో 9మందిని ఎన్నుకున్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తి

విశాలాంధ్ర- ఆదోని : ఈ నెల 13వ తేదిన జరగబోయే పట్టభద్రుల, ఉపాధ్యాయ, ఎమ్మెల్సీ ఎన్నికలకు సర్వ సిద్ధం చేశామని ఆదోని సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్ తెలిపారు. శనివారం పట్టణంలోని స్థానిక సెయింట్ జోసెఫ్ హైస్కూల లో డిస్ట్రిబ్యూటర్ సెంటర్‌ను అధికారులతో కలిసి పరిశీలించి, సలహాలు, సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్చి 13న పట్టభద్రుల, ఉపాధ్యాయ, ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా ఆదోని రెవెన్యూ డివిజన్‌లో ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటర్ల కోసం డివిజన్‌లోని 9 మండలాల్లో 17341 మంది ఓటర్లు వున్నారని, 19 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయగా ఆదోనిలో 6, గోనెగండ్లలో2, హొళగుందలో1, నందవరంలో1, మంత్రాలయంలో 1, కోసిగిలో 1, కౌతాళంలో 1, పెద్దకడుబూరులో 1, ఎమ్మిగనూరులో 5 కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓటర్ల కోసం డివిజన్‌లోని 9మండలాల్లో 1261 మంది ఓటర్లు వుండగా 9 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయగా ఆదోనిలో 1, హొళగుందలో 1, నందవరంలో 1, మంత్రాలయంలో 1, కోసిగిలో 1, కౌతాళంలో 1, పెద్దకడుబూరులో 1, ఎమ్మిగనూరులో 1 ఏర్పాటు చేసి డివిజన్‌లో 6 జోన్‌లుగా విభజించడం జరిగిందన్నారు. స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికలకు గాను 259 మంది ఓటర్లు వుండగా ఆదోని సబ్ కలెక్టర్ కార్యాయలంలో పోలింగ్ కేంద్రంగా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.

చిన్నారి గుండె ఆపరేషన్ విజయవంతం

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : తెలుగుదేశం పార్టీ ఇంచార్జి టీజీ భరత్ చొరవతో 9 ఏళ్ల చిన్నారి గుండె ఆపరేషన్ విజయవంతం అయ్యింది. కర్నూలు నగరంలోని బాపూజీ నగర్ కు చెందిన నాగమద్దయ్య, గీతల కుమార్తె రూపకు గుండెలో రంధ్రం ఏర్పడింది. దీంతో కర్నూల్లోని ఓ ప్రైవేటు హాస్పిటల్ వైద్యులు ఇక్కడ సర్జరీ చేయడం కష్టమని, హైదరాబాద్ వెళ్లాలని రూ. 4 లక్షలు ఖర్చవుతుందని చెప్పారు. దీంతో దిక్కుతోచని స్థితిలో పాప కుటుంబ సభ్యులు టీజీ భరత్ ను కలిసి సమస్య తెలిపారు. దీంతో వెంటనే స్పందించిన కర్నూల్లోని గౌరి గోపాల్ హాస్పిటల్ లో చేర్పించి ఫిబ్రవరి 11 వ తేదీన విజయవంతంగా ఆపరేషన్ చేయించారు. ఈ సందర్భంగా శనివారం ఆపరేషన్ తర్వాత కోలుకున్న పాపతో కలిసి కుటుంబ సభ్యులు మౌర్య ఇన్‌లో టీజీ భరత్ ను కలిసి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం టిజి భరత్ మాట్లాడుతూ తమ హాస్పిటల్ లో విజయవంతమైన వైద్యులు డాక్టర్ లక్ష్మణ స్వామి ఉన్నారని. చిన్నారి ఆపరేషన్ విజయవంతంగా పూర్తి చేశారని ఇందుకు సంతోషంగా ఉందన్నారు. ఈకార్యక్రమంలో వార్డు నేతలు తారనాథ్, మధు, శ్రీనివాసులు, మద్దయ్య, రాము తదితరులు పాల్గొన్నారు.

సచివాలయానికి చీలికలు

విశాలాంధ్ర - మద్దికేర రూరల్ : మండల కేంద్రమైన మద్దికేర మండల

పరిధిలోని బురుజుల గ్రామంలో ఉన్నటువంటి ఏకైక గ్రామ సచివాలయానికి చిలికలు ఏర్పడ్డాయి. వైసిపి ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా దేశంలోని ఏ రాష్ట్రంలో లేని విధంగా గ్రామ సచివాలయాలను రూపు కల్పన చేసి అందులో సిబ్బంది నియమించి ప్రజలకు సేవలు అందిస్తుంది. అయితే ఈ గ్రామంలోని సచివాలయానికి మూడు సంవత్సరాల కూడా నిండకముందే పునాదిలో బేస్ మట్టంపై ఒక పక్క చీలికలు ఏర్పడినప్పటికీ ప్రజా ప్రతినిధులు అధికారులు వాటిని పట్టించుకోకుండా నిర్లక్ష్యం చేస్తున్నారు. నాసిరికమైన ఇసుక, సిమెంట్, వలనే ఈ చిలుకలు ఏర్పడినాయని భవిష్యత్తులో ఈ గోడ కూలే అవకాశం ఉన్నది అని గ్రామ ప్రజలు అంటున్నారు.ఇప్పటికైనా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు.

నీటి దాహం తీర్చడానికి దాతలు ముందుకు రావాలి

విశాలాంధ్ర - హొళగుంద : కన్నడ ఉపాధ్యాయుడు దివంగత చిన్నహ్యాట కన్నడ ఉపాధ్యాయుడు కురువ బీరప్ప జ్ఞాపకార్థం మంచినీటి చలివేంద్రాన్ని ఎంపీపీ నూర్జహాన్ తనయుడు ఈసా వైకాపా సీనియర్ నాయకుడు కురువ శేషప్ప ప్రారంభించారు. ఈ సందర్భంగా ఈసా మాట్లాడుతూ ప్రజలకు మంచినీటి దాహం తీర్చుదానికి దాతలు ముందుకు రావాలని విజ్ఞప్తి చేశారు .చలివేంద్రాన్ని ప్రారంభించి ప్రజలకు నీటి దాహం తీరుస్తున్న ఉపాధ్యాయుడు బీరప్పకుటుంబానికి కృతజ్ఞతలు తెలిపారు .ప్రజలు నీటి వృధాను చేయకుండా నీటిని పొదుపుగా ఉపయోగించుకోవాలని కోరారు .చలివేంద్రం నిర్వాహకుడు బసవ మాట్లాడుతూ ప్రజలకు నీటి దాహం తీర్చుదానికి వేసవి ముగిసేంతవరకు చలివేంద్రాన్ని కొనసాగిస్తామని అన్నారు .సహకరించిన ప్రజలకు పంచాయతీ పాలకవర్గానికి అధికారులకు అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైకాపా మండల కన్వీనర్ షఫీ ఉల్లా,వైకాపా నాయకులు మల్లయ్య,ఎస్కే గిరి, లక్ష్మన్న ,ఉరుకుందప్ప ,టీడీపీ నాయకులు కాళికా ప్రసాద్ ,మోయిన్, ఆదం వీరేష్, అర్జున్,తిక్కస్వామి, మల్లికార్జున,వామపక్షాల నాయకులు వెంకటేష్ ,నాగరాజ్ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

చౌడేశ్వరి ఆలయ అభివృద్ధికి విరాళం

విశాలాంధ్ర - బనగానపల్లి : నంద్యాల జిల్లా మండల పరిధిలోని నంద వరం చౌడేశ్వరి దేవస్థానం ఆలయ అభివృద్ధి కొరకు తోగటవీర క్షత్రియ జ్యోతి ఉత్సవ కమిటీ, అయోధ్య నగర్ ,ప్రొద్దుటూరు వారు (ఒక లక్ష ఒక వెయ్యి నూట పదహారు) 101116/- రూపాయలు ఆలయ కార్య నిర్వహణ అధికారి కి రామానుజన్ నగదును అందించారు.

ఇంటర్ ప్రథమ,ద్వితీయ విద్యార్థులకు ఉచిత హాల్ టికెట్లు ఇవ్వాలి

విశాలాంధ్ర -కర్నూలు : జిల్లా వ్యాప్తంగా ఇంటర్ చదువుతున్న విద్యార్థులకు ఉచిత హాల్ టికెట్లు ఇవ్వాలని అఖిల భారత విద్యార్థి సమైక్య (ఏఐఎస్ఎఫ్) కర్నూల్ నగర సమితి ఆధ్వర్యంలో ఆర్ఐఓ ఆఫీస్ ముందు నిరసన తెలియజేసి అనంతరం డివిఈవోకి వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు డి .సోమన్న నగర కార్యదర్శి మునిస్వాములు మాట్లాడుతూ కరోనా వల్ల చాలామంది రైతులు, రైతు కూలీలు చాలా నష్టపోయారని, జిల్లాలో కూడా నష్టపోయినటువంటి రైతులు అతివృష్టి, అనావృష్టి వలన ఊర్లు ఖాళీ చేసి గుంటూరు, బెంగుళూరు తదితర ప్రాంతాలకు వలసలు వెళ్లారని వారితో పాటే వారి పిల్లలను కూడా వలసలకు తీసుకువెళ్లారని స్థానికంగా ఉన్నటువంటి రైతులు కూడా వారి పిల్లలను పొలం పనులలో వారికి సహాయంగా ఉంటారంటూ పొలం పనులు చేయించుకుంటూ జీవనం సాగించారని దీంతో చాలామంది విద్యార్థులు కళాశాలలకు రాలేకపోయారని అదేవిధంగా ఇప్పుడు హాల్ టికెట్లు రానటువంటి విద్యార్థులందరూ కూడా పేద మధ్య తరగతికి సంబంధించినటువంటి ప్రభుత్వ కళాశాలలో చదువుతున్న విద్యార్థులు కావడం బాధాకరమైన విషయమని, ఇటువంటి తరుణంలో రాష్ట్ర ప్రభుత్వం హాజరు శాతాన్ని అడ్డుగా పెట్టి విద్యకు దూరం చేస్తూ మరింత నిరక్షరాస్యత పెరిగే విధంగా వ్యవహరించడం చాలా దారుణమని అన్నారు. అదేవిధంగా 60%పైగా ఉన్నటువంటి విద్యార్థులకు డీడిల పేరుతోటి వేలకు వేలు ఫీజులు వసూలు చేయడం దారుణమని 70% నుంచి 75% వరకు ఉన్నటువంటి విద్యార్థులకు 1000 నుంచి 1500 డీడీ ల పేరుతో అదే విధంగా 60% నుంచి 70% ఉన్నటువంటి విద్యార్థులకు 2000నుంచి 2500రూపాయలు ఇలా రేట్లు పెట్టి విద్యార్థుల రక్తాన్ని తాగడం చాలా దారుణమైన విషయమని, డబ్బులు లేనటువంటి విద్యార్థులు మాత్రమే ప్రభుత్వ పాఠశాలల్లో కళాశాలలో చదువుతున్నారని కానీ అక్కడున్నటువంటి విద్యార్థులకు కూడా ఇలా వేలకు వేల ఫీజులు కట్టి ఎగ్జామ్స్ రాయాల్సిన పరిస్థితి తీసుకు రావడం సిగ్గుచేటు అని అన్నారు. అదేవిధంగా 60% ఉన్నటువంటి విద్యార్థులను మొత్తానికి పరీక్షలు రాయకుండా చేయడం దారుణమైన విషయమని ఇప్పటికైనా రాష్ట్ర జిల్లా విద్యాశాఖ అధికారులు పేద బడుగు బలహీన వర్గాలైనటువంటి విద్యార్థుల మీద దయ ఉంచి వారిని ఇప్పటితో విద్యను ఆపకుండగా కొనసాగించే విధంగా చర్యలు తీసుకొని అందరికీ ఉచిత హాల్ టికెట్లు ఇవ్వాలన్నారు. వెనుకబడినటువంటి కర్నూలు జిల్లా ను దృష్టిలో పెట్టుకొని జిల్లాలో చదువుతున్న విద్యార్థులను 15వ తేదీ జరిగే పరీక్షకు అందరు విద్యార్థులు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని అందరికీ హాల్ టికెట్లు మంజూరు చేయాలని వారు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో విద్యార్థులు అందరినీ కలుపుకొని పరీక్ష సమయంలోపు పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని వారు హెచ్చరించారు. ఏఐఎస్ఎఫ్ నగర ఉపాధ్యక్షులు విజయ్, బన్నీ, నగర సహాయ కార్యదర్శిశ్రీను,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారానికి తెర

▶ పీడీఎఫ్ అభ్యర్థులు విజయానికి విస్తృత ప్రచారం

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : ఎమ్మెల్సీ ఎన్నికలకు శనివారం సాయంత్రం 4గంటలకు తెరపడింది. గత రెండు మాసాలుగా ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థులు గతంలో ఎన్నడూ లేని విధంగా క్షేత్రస్థాయిలో ప్రచారం చేయడం విశేషం. ఉపాధ్యాయ, ఎమ్మెల్సీ ఎన్నికలలో గతంలో ప్రదాన పార్టీలు పోటీ చేసేవి కావు అయితేఈ ధఫా వైసీపీ ఉపాధ్యాయ ఎమ్మెల్సీకి పోటీ పెట్టడం, దీంతో ప్రభుత్వ ఉపాధ్యాయులు, ప్రైవేట్ ఉపాధ్యాయుల మధ్య పోటీ వాతావరణం సృష్టించి అధి కారపార్టీ లబ్దిపొందాలని చూడటం విమర్శలకు తావి స్తుంది. ఉపాధ్యాయ ఎమ్మెల్సీకి ఎమ్మెల్సీ కత్తినర సింహారెడ్డి నరసింహారెడ్డి పోటీలో నిలిచారు. కత్తినర సింహారెడ్డికి ఉమ్మడి కర్నూలు, అనంతపురం, కడప జిల్లాలో పెద్దఎత్తున ఉపాధ్యాయుల యూనియన్‌ల మద్ద తుతో పాటు వామపక్షపార్టీలు, ప్రజాసంఘాలు మద్దతు ఇస్తున్నాయి. దీనికి తోడు టీడీపీ పార్టీ కూడా సంపూర్ణ మద్దతు తెలియచేయడం కత్తినరసింహారెడ్డికి కలసివచ్చే అవకాశం ఉంది. గత 6సంవత్సరాలుగా శాసనమండలి లో ప్రభుత్వ, కాంట్రాక్టు ఉపాధ్యాయుల సమస్యలపై గళం వినిపించి వారి సమస్యల పరిస్కారం కోసం అయన కృషిచేయడం అనేక సమస్యలు పరిష్కారం కావడం కత్తినరసింహారెడ్డికి కలిసి వస్తుంది. కత్తినర సింహారెడ్డి విజయం కోసం ఉపాధ్యాయసంఘాలు పెద్దఎత్తున కృషిచేస్తున్నాయి. ఉమ్మడి మూడు జిల్లాలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీకి 28,148 ఓట్లు ఉండగా అందులో కర్నూలు 5,391, నంద్యాల 4,428, సత్యసాయి జిల్లా 3,348, అనంత పురం 5564, వైఎస్ఆర్ జిల్లా 7,461, అన్నమయ్య జిల్లా 1,951 ఓట్లు ఉన్నాయి. పట్టభద్రుల ఎన్ని కలలో పోటీలో ఉన్న పీడీఎఫ్ అభ్యర్థి పోతుల నాగరాజు జిల్లాలో విస్తృత గా ప్రచారం నిర్వహించారు. పోతుల నాగరాజును గెలిపించాలని వామపక్ష పార్టీలతో పాటు ప్రజాసంఘాల నాయకులు కార్యకర్తలు పెద్దఎత్తున ప్రచారం నిర్వహించారు. సీపీఐ రాష్ట్రనాయకత్వం కూడా పీడీఎఫ్ అభ్యర్థుల విజయం కోసం ఉమ్మడి కర్నూ లు జిల్లాలో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు.జిల్లా నాయకత్వం, ప్రజా సంఘాల నాయకులు క్షేత్రస్థాయిలో ఓటర్లను కలసి నాగరాజు విజయం కోసం ప్రచారం చేశారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ 3,30,124 ఓట్లు ఉన్నాయి. గతంలో ఉన్న ఓట్లును ప్రభుత్వం రద్దుచేసి మరలా ఓటర్లను నమోదు చేసుకోవాలని ప్రభు త్వం నిర్ణయం వలన కొంత గందరగోళం ఏర్పడింది. పెద్దఎత్తున దొంగ ఓట్లు నమోదు కావడం, నిజమైన ఓటర్లను తొలగించాలనే ఆరోపణలు ఉన్నాయి.

పీడీఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థులను గెలిపించండి

విశాలాంధ్ర - పత్తికొండ : పశ్చిమ రాయలసీమ ఎమ్మెల్సీ ఎన్నికల బరిలో నిలిచిన పీడీఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థులు కత్తి నరసింహారెడ్డి, పోతుల నాగరాజులను గెలిపించాలని సీపీఐ మండల కార్యదర్శి డి.రాజా సాహెబ్ ఓటర్లను అభ్యర్థించారు. శనివారం పట్టణంలోని గుత్తి సర్కిల్, స్టేట్ బ్యాంక్ సర్కిల్ లలో మరియు ముత్తూట్ ఫైనాన్స్, పోస్ట్ ఆఫీస్ లలో పట్టభద్రులను కలుసుకొని ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగ,ఉపాధ్యాయులు, నిరుద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలపై శాసనమండలిలో వానీని వినిపించే ఉద్యమ నాయకులను గెలిపించాలన్నారు. ఈనెల 13న జరిగే ఎన్నికలలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి కత్తి నరసింహారెడ్డి, పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి పోతుల నాగరాజు లకు మొదటి ప్రాధాన్యత ఓటును వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు అల్తాఫ్, ఏఐటీయూసీ తాలూకా అధ్యక్షులు నెట్టికంటయ్య, సీపీఐ పట్టణ సహాయ కార్యదర్శి శ్రీనివాసులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర - హొళగుంద : పీడీఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థుల గెలుపు కోరుతూ ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఎమ్మెల్సీ అభ్యర్థికత్తి నరసింహా రెడ్డికి, పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి పోతుల నాగరాజుకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ఏఐఎస్ఎఫ్ ఆద్వర్యంలో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా సమితి సభ్యుడు శ్రీరంగ ఏఐఎస్ఎఫ్మండల కార్యదర్శి సతీష్‌కుమార్, హెళా గుంద మండల కేంద్రంలో తెరు బజార్లో ఎరువు దుకాణాలు, బీసీ కాలనీ ఎస్సీ కాలనీ,రాజ్ నగర్ కాలనీలో ఓటర్లను కలుసుకొని ఎన్నికల ప్రచారం చేపట్టారు.

వేసవిలో తాగునీటి ఎద్దడి లేకుండా చేస్తాం

విశాలాంధ్ర - హొళగుంద : హొళగుంద గ్రామపంచాయతీ ప్రజలకు వేసవిలో తాగునీటి ఎద్దడి లేకుండా చేస్తామని సర్పంచ్ చలువాది రంగమ్మ అన్నారు. 10 20 హార్స్ పవర్ విద్యుత్ మోటర్లు కాలిపోవడంతో వెంటనే మరమ్మతు చేసి బిగించామని అన్నారు. పైప్ లైన్ లీకేజీ పైప్ లైన్ లామరమ్మతు పనులు వెంటనే చేపట్టి కాలనీ ప్రజలకు తాగునీరు అందిస్తామని అన్నారు. ప్రజలు నీటిని పొదుపుగా వాడుకోవాలని నీటిని వృధా చేయద్దని కోరారు వేసవి దృశ్య ప్రజలకు ఐదు రోజులకు ఒకసారి నీటిని వంతులు వారీగా వదులుతామని ప్రజలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి రాజశేఖర్ గౌడ్,సర్పంచ్ తనయుడు పంపాపతి ,ఉపసర్పంచ్ మీనాక్షమ్మ ,వార్డ్ మెంబర్లు వాటర్ మెన్లు చాకలి ఎల్లప్ప, రమేష్,గోపాల్,కృష్ణ పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు సర్వం సిద్ధం

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లు సర్వం సిద్ధం చేశామని జిల్లా కలెక్టర్ పి.కోటేశ్వర రావు పేర్కొన్నారు.శనివారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణ పై జిల్లా కలెక్టర్ పి.కోటేశ్వర రావు పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పట్టభద్రులు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ, స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించిన పోలింగ్ ఈ నెల 13వ తేదీన పోలింగ్ ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 4గంటల వరకు జరుగుతుందన్నారు.. టీచర్స్ ఎమ్మెల్సీ, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల కౌంటింగ్ అనంతపురంలోను, స్థానిక సంస్థల ఎమ్మెల్సీ కౌంటింగ్ కర్నూలు లో జరుగుతుందని తెలిపారు. కర్నూలు జిల్లాలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి 74 పోలింగ్ కేంద్రాలు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి 27 పోలింగ్ కేంద్రాలు, స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి కర్నూలు, నంద్యాల జిల్లాలలో 6 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని జిల్లా కలెక్టర్ వివరించారు. పట్టభద్రుల ఓటర్లు 61,633 ఉన్నారని, ఉపాధ్యాయ ఓటర్లు 5,391 మంది ఉన్నారని మరియు స్థానిక సంస్థల ఓటర్లు 1178 మంది ఉన్నారని పేర్కొన్నారు. గ్రాడ్యుయేట్ ఓటర్లకు 93%, టీచర్స్ ఓటర్లకు 89%, స్థానిక సంస్థల ఓటర్లకు 100 శాతం ఓటర్ స్లిప్స్ పంపిణీ చేశామని జిల్లా కలెక్టర్ వివరించారు.గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు 74 మంది పీవోలు, 74 మంది ఏపీవోలు,148 మంది ఓ పి ఓ లను నియమించామన్నారు. టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు 27 మంది పిఓలు, 27 మంది ఏపీవోలు,54 మంది ఓపిఓలను నియమించామన్నారు.. రిజర్వులో 34 మంది పిఓలు, 34 మంది ఏపీవోలు, 68 మంది ఓపిఓలు రిజర్వులో ఉంచామన్నారు. స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు 6 మంది పీవోలు, 6 మంది ఏపీవోలు, 12 మంది ఓపిఓలను నియమించగా ఒక పిఒ, ఒక ఏపీఓ, ముగ్గురు ఓపివోలను రిజర్వులో ఉంచామన్నారు. కాగా అన్ని పోలింగ్ స్టేషన్లకు ఒక్కొక్కరు చొప్పున 107 మంది మైక్రో అబ్జర్వర్లను నియమించామని, 22 మంది మైక్రో అబ్జర్వర్లను రిజర్వులో ఉంచామని కలెక్టర్ వివరించారు.. వీరందరికీ ఎన్నికల విధులు కేటాయిస్తూ ఉత్తర్వులు పంపామని తెలిపారు.. ఎన్నికలు జరిగే ప్రాంతాలను 16 రూట్లుగా విభజించి 16 మంది జోనల్ ఆఫీసర్లను, 17 మంది రూట్ ఆఫీసర్లను నియమించామన్నారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీకి 49 మంది అభ్యర్థులు,టీచర్స్ ఎమ్మెల్సీకి 12 మంది అభ్యర్థులు, స్థానిక సంస్థల ఎమ్మెల్సీకి ముగ్గురు అభ్యర్థులు బరిలో ఉన్నారన్నారు.స్థానిక సంస్థల ఎన్నికల కౌంటింగ్ కర్నూలు నగరంలోని సిల్వర్ జూబ్లీ కళాశాలలో జరుగుతుందని పేర్కొన్నారు.పట్టభద్రుల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల బ్యాలెట్ బాక్సులను పటిష్ట బందోబస్తు నడుమ అనంతపురం కౌంటింగ్ సెంటర్ కు పంపించడం జరుగుతుందని తెలిపారు.. స్ట్రాంగ్ రూమ్ లలో సీసి కెమెరాలు, వెబ్ కాస్టింగ్ ఏర్పాటు చేయడం జరిగిందని, పొలిటికల్ పార్టీ ల ప్రతినిధులు స్ట్రాంగ్ రూమ్ పరిధిలో ఉండే అవకాశం కూడా కల్పించామన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో వెబ్ కాస్టింగ్ ఏర్పాటు చేశామని, 56 క్రిటికల్ పోలింగ్ కేంద్రాల్లో వీడియోగ్రఫీ కూడా ఏర్పాటు చేశామన్నారు.ఎలక్షన్ కమీషన్ ఆఫ్ ఇండియా వారి ఆదేశాల మేరకు పోలింగ్ కేంద్రాలలో ఓటర్ గుర్తింపు కార్డుగా 10 రకాల కార్డులను అనుమతించడం జరుగుతుందని పేర్కొన్నారు. జాయింట్ కలెక్టర్ ఎస్.రామసుందర్ రెడ్డి అడిషనల్ ఎస్పీ ప్రసాద్ మాట్లాడుతూ కర్ణాటక, తెలంగాణ సరిహద్దుల్లో 12 చెక్పోస్టులు ఏర్పాటు చేశామని, ప్రతి మండలంలో ఫ్లయింగ్ స్క్వాడ్లు ఏర్పాటు చేశామని, బందోబస్తు కోసం 1124 మందిని పోలీసులను నియమించామని తెలిపారు.ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ రాంసుదర్‌రెడ్డి , జిల్లా రెవెన్యూ అధికారి నాగేశ్వర రావు పాల్గొన్నారు.

ఐదవ తరగతి ప్రవేశం కొరకు దరఖాస్తు

విశాలాంధ్ర - వెల్దుర్తి : మహాత్మ జ్యోతి బాపూలే ఆంధ్రప్రదేశ్ వెనుక బడిన తరగతుల సంక్షేమ గురుకుల విద్యాలయం సంస్థలో 2023నుండి 24 విద్యార్థి సంవత్సరానికి గాను ప్రవేశ పరీక్ష పద్ధతి ద్వారా ఆహ్వానించ బడుతుందని ప్రిన్సిపాల్ ఎస్ సబసబాన్‌బేగం ఒక ప్రకటనలో తెలిపారు. అర్హులైన అభ్యర్థులు దరఖాస్తులను 06.03.2023 నుండి 04.04. 2023వరకు ఆన్లైన్లో ద్వారా సమర్పించాలని ఏమైనా సమస్యలు తెలుసుకోవాలని అనుకుంటే ప్రిన్సిపాల్‌ను సంప్రదించని అన్నారు.

పైప్ లైన్ పనులు చేపట్టండి

విశాలాంధ్ర - మద్దికేర రూరల్ : మండలంలోని అభివృద్ధి పనులు అంటే అత్యంత వేగంగా సకాలంలోనే పూర్తి చేస్తుంది వైసిపి ప్రభుత్వం అనేది నానుడి ప్రజల్లో ఉంది. అయితే బురుజుల గ్రామంలో మంచినీటి సదుపాయం కోసం గుంతలు తీసి నెలలు గడుస్తున్న పట్టించుకోకుండా వదిలేశారని గ్రామ ప్రజలు అన్నారు. ఈ గుంతల్లోకి అంగన్వాడి విద్యార్థులు ఎంతో మంది పడి గాయపడ్డారు అని తెలిపారు. గుంతల్లో మురుగు నీరు నిల్వ ఉండడంతో అంటు వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నది. కావున త్వరితగతన పనులు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.